రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో మధుబాబుకు గోల్డ్ మెడల్స్

విశాలాంధ్ర-కశింకోట : ఇటీవల గుంటూరులో రాష్ట్ర స్థాయి మాస్టర్ లెవెల్ ఛాంపియన్ షిప్ స్విమ్మింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో కశింకోట పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న జి. మధుబాబు పాల్గొన్నారు. స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో 400, 200 మీటర్ల ఫ్రీస్టైల్ విభాగాల్లో రెండు గోల్డ్ మెడల్స్, 100 మీటర్ల బటర్ ఫ్లై, బ్యాక్ స్ట్రోక్ విభాగంలో రెండు సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ ప్రతిభ పట్ల మధ్యప్రదేశ్ భోపాల్లో జరగబోయే జాతీయస్థాయి మాస్టర్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికై అయ్యారు. ఈ విజయం పట్ల జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు. అలాగే ఈ పోటీల్లో పాల్గొనేందుకు ప్రోత్సహించిన కశింకోట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ స్వామి నాయుడు, తోటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

పార్లమెంట్ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి కొల్లు రవీంద్ర నివాళి

విశాలాంధ్ర-అనకాపల్లి: తెలుగు దేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయం కి సోమవారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత విచ్చేసి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, పార్లమెంట్ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ,మాజీ శాసన మండలి సభ్యులు పప్పల చలపతిరావు ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. పార్లమెంట్ ఆఫీసులో పార్టీ నాయకులు అనకాపల్లికి గురుగ్గా విచ్చేసిన మంత్రి కొల్లు రవీంద్ర కి మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధనాగ జగదీశ్వరరావు అందించారు

పెండింగు అర్జీలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-అనకాపల్లి : కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరిం చాలని కలెక్టరు విజయక్రిష్ణన్ తెలిపారు. అర్జీదారులతో అధికా రులు నేరుగా మాట్లాడాలన్నారు. పెండింగు అర్జీలను వెంటనే పరిష్కరిం చాలన్నారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా అర్జీదారులతో మాట్లాడి పరిష్కారం చూపాలని తెలిపారు. సమస్య పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాలను వివరించాలని తెలిపారు. ప్రజల సమస్యలను గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కరించాలని కలెక్టరు తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టరుతో పాటు జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, ఎస్పీని సుబ్బలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఏ.పి. స్టేట్ యోగ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ గా పుల్లేటి సతీష్

విశాలాంధ్ర-చోడవరం: ఏ.పి. రాష్ట్ర యోగ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ గా అనకాపల్లి జిల్లా చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం గురువు పుల్లేటి సతీష్ నియమి తులయ్యారు. గడిచిన 20 సంవత్సరాలుగా చోడవరం, అనకాపల్లిలో పతంజలి యోగా శిక్షణ కేంద్రాలు నెలకొల్పి పరిసర ప్రాంత విద్యార్థులకు, ప్రజలకు యోగా మీద అవగాహన కల్పించి సంపూర్ణ ఆరోగ్య సంతులనం తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటివరకు చాలామంది చిన్నారులను, స్త్రీ పురుషులను జిల్లా, రాష్ట్ర, దేశస్థాయిలో విజేతలుగా తీర్చిదిద్దిన ఘనత పుల్లేటి దే. 2016 నుండి జిల్లా స్థాయి ఉత్తరాంధ్ర స్థాయి రాష్ట్రస్థాయి యోగా పోటీలు మరియు ఉచిత యోగ శిక్షణ శిబిరాలు నిర్వహించినందుకు గాను ఏ.పి. స్టేట్ యోగ అసోసియేషన్ నుండి అరుదైన అవకాశం యోగ గురువు పుల్లేటి సతీష్ కు దక్కింది. కొత్తగా నియమితులైన స్టేట్ యోగ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ ను అనకాపల్లి ఎం.పి. సి.ఎం రమేష్, స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు, యోగా కేంద్రం చైర్మన్ పసుమర్తి అశోక్, చిన్నపిల్లల వైద్యులు బంగారు కృష్ణ, సీనియర్ జర్నలిస్టు ఓరుగంటి రాంబాబు, ఉషోదయ విద్యా సంస్థల చైర్మన్ ఐకిరెడ్డిపాటి రమణాజీ, యోగ టీచర్స్ బొగ్గవిల్లి గణేష్, కొట్నాల హరి కిరణ్, పతంజలి యోగ కేంద్ర సభ్యులు, చోడవరం ప్రజలు ప్రముఖులు అభినందించారు.

నేడు ఈఎస్ఐ ఆసుపత్రికి భూమి పూజ

వర్చువల్ విధానంలో ప్రధాని మోడీ శంకుస్థాపన



విశాలాంధ్ర-రాంబిల్లి : జిల్లాలో గల ఏపి సెజ్ (బ్రాండిక్స్) పరిధిలో ఏర్పాటు కానున్న ఈఎస్ ఐ ఆసుపత్రి నిర్మాణం కొరకు నేడు జరగబోయే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా పాల్గొని భూమి పూజ చేయనున్నట్లు జనసేన నియోజకవర్గ కేంద్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కూటమి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్యుతాపురం ఏపి సెజ్ లో (బ్రాండిక్స్) దగ్గరలో ఈఎస్ఐ హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమం మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారన్నారు.గత ప్రభుత్వం ఈఎస్ ఐ ఆసుపత్రి విషయంలో ఎటువంటి శ్రద్ధ చూపలేదని స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చొరవతో ఎట్టకేలకు ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు.కాగా ఈ భూమి పూజా కార్యక్రమానికి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ సీఎం రమేష్, మంత్రులు కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తదితర కూటమి నాయకులు హాజరవుతున్నారని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగ నాయకులు,మండల ఇంచార్జ్ బైలపూడి రామదాసు, శ్రీనివాసరావు, చిన్నారావు, టిడిపి, జనసేన మండల అధ్యక్షులు వి.దిన్ బాబు, బాజ్జీ, నూకన్న దొర కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశోధన రంగంలో అద్భుతం ప్రతిభ కనబరచాలి

విశాలాంధ్ర-అనకాపల్లి: స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో సోమవారం డిపార్ట్మెంట్ డే వేడుకలు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాస్త్రవేత్త/ఇంజనీర్ ఎ (గ్రూప్ డైరెక్టర్, ఎల్ ఎ ఎ %ఐ% యస్ ఎ పి టి, సిస్టమ్ రిలయబిలిటీ, సతీష్ ధావన్ స్పేస్ సెంటర్, శ్రీహరికోట జి. అప్పన్న విచ్చేసారు. విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతూ..మేక్ ఇన్ ఇండియా లో భాగంగా మన ఇస్రో లో సొంతంగా తక్కువ ఖర్చుతో కూడిన ఉపగ్రహం తయారు చేసి అగ్ర దేశాలతో పోటీపడుతున్నందుకు మనం అందరం గర్వ పడాలని తెలియచేసారు. ఇంజనీరింగ్ విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగంలోనే కాదు పరిశోధన అభివృద్ధి రంగంలో కూడా ముందుకు సాగాలని, వారి ప్రతిభ ని కనబరచి దేశానికి మంచి పేరు తేవాలని కోరారు. ఇస్రో లో ఇంజనీర్లకు వివిధ విభాగా లలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు మాట్లాడుతూ. ఇన్స్టిట్యూట్ ఆఫ్ అసోసియేషన్ ఫర్ కంప్యూటింగ్ మెషినరీ (ఏ సి యమ్) ,కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సిఎస్ఐ) వంటి ప్రతిష్టాత్మక సంస్థలు అనుభవం తో సియస్ఈ వివిధ టెక్నికల్ ఈవెంట్స్ కండక్ట్ చేసినందుకు ఎక్కువమంది విద్యార్థులు పోటీలలో పాల్గొని వాళ్ళు వినూత్న ఆలోచనలతో వివిధ నమూనాలని ప్రదర్శించినందుకు అభినందించారు. కేవలం మెంబర్స్ గా ఉండటమే కాకుండా ఉత్సాహం గా టెక్నాలజీ ట్రాన్స్ఫర్ నిర్వహించాలని తెలిపారు. విభాగాధిపతి డా. కె. సుజాత మాట్లాడుతూ. డిపార్ట్మెంట్ లో ప్రతి విద్యార్థి, అధ్యాపకులు సి యస్ ఐ, ఏ సి యమ్ లో భాగస్వామ్యం కావటం సంతోష కరమని అన్నారు. ఈ సందర్భంగా జి. అప్పన్న, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్రెండ్స్ ఇన్ రీసెర్చ్ ఇన్నోవేషన్స్ పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ పుస్తకం లో ప్రస్తుత చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ లో చేస్తున్న పరిశోధనలు ప్రచురించారు. ఉత్తమ ప్రతిభ, ఉత్తమ హాజరు ఉన్న విద్యార్థులు అవార్డులు సి ఎస్ ఐ విద్యార్థులకి బ్యాడ్జీలు పంపిణీ చేశారు. ఏసియం విద్యార్థులకి టీ షర్టులు, బ్యానర్ ని లాంచ్ చేశారు. ఈ డిపార్ట్మెంట్ డే సందర్భంగా ఇన్ఫో క్విజ్, టెక్నికల్ టాక్, ఐటీ మోడల్ పోటీలు, ఇన్నోవేటివ్ ఐడియా, ఈ-స్పోర్ట్స్, లోగో డిజైన్ వంటి వివిధ రకాల పోటీలు నిర్వహించారు. తరవాత ఏసియమ్, సిఎస్ఐ ఈవెంట్లలో గెలిచిన విద్యార్థులకి బహుమతులు ఇచ్చి ప్రోత్సహించారు. కంప్యూటింగ్ , టెక్నాలజీ రంగంలో విద్యార్థులు తమ ప్రతిభను, పరిశీలను ప్రదర్శించడానికి వేదికను పెంపొందించడంలో ఈ సంఘటనలు కీలక పాత్ర పోషిస్తాయి. ఇటువంటి సమావేశాలు, కార్యకలాపాలలో పాల్గొనడం వలన వారి జ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా నిపుణులు , తోటివారితో నెట్వర్క్ చేసుకునే అవకాశాలను కూడా అందిస్తుంది, తద్వారా వారి మొత్తం వృద్ధికి వృత్తిపరమైన అభివృద్ధికి దోహదపడుతుంది.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ ను తరలించాలి

కలెక్టరేట్ వద్ద వీరు యాదవ్ నిరసన

విశాలాంధ్ర-అనకాపల్లి : జిల్లా కేంద్రం నడి బొడ్డున జోనల్ కార్యాలయం ఆవరణంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రపల్లి వీరు యాదవ్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్లో ఉన్నతాధికారి పి.డి హౌసింగ్ వై.శ్రీనివాసరావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరు యాదవ్ మాట్లాడుతూ.. గత 12 ఏళ్లుగా జీవీఎంసీ అనకాపల్లి జోనల్ అధికారులు నగరం నడిబొడ్డున ఖాసాసాల మధ్యలో జీవీఎంసీ హైస్కూల్ కు ఆనుకొని అదే జోనల్ కార్యాలయంలో అనధికారికంగా కొనసాగిస్తున్న డంపింగ్ యార్డ్ ను తరలించాలని, ఎంత మొరపెట్టుకున్నా అధికారుల్లో చలనం లేదని. వచ్చిన ప్రతి కమిషనర్ కి, ప్రతి కలెక్టర్ కి ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. 12 ఏళ్లలో ఎన్నో ప్రభుత్వాలు మారాయని ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడా ఈ డంపింగ్ యార్డ్ ను తొలగించలేదని. ఈ డంపింగ్ యార్డ్ వలన ఎంతో దయనీయమైన పరిస్థితుల మధ్య స్థానికులు జీవిస్తున్నారు. జీవీఎంసీ కమిషనర్లు ప్రజాధనం వృధా చేస్తూ ఒక్కో కమిషనర్ ఒక్కో ఆలోచనతో కాంట్రాక్టర్లకు కాసులు కురిపిస్తున్నారని ఆరోపించారు. డంపింగ్ యార్డ్ తరలింపే ప్రయత్నం మాత్రం చేయడం లేదని. ఇప్పుడు కూడా అదే విధంగా కొత్తగా వచ్చిన జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ సంపత్ కుమార్ ఈనెల 22 న జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కార్యాలయాన్ని విచ్చేసి, అక్కడ నిర్వహిస్తున్న డంపింగ్ యార్డ్ ను పరిశీలించి, మున్సిపల్ సిబ్బంది పట్టణ నలుమూలల నుంచి సేకరించిన చెత్తను మునిసిపాలిటీ వాహనాల్లో తీసుకువచ్చి క్లోజ్డ్ కాంపాక్టర్ వాహనాల్లోకి డంపింగ్ చేసి అనంతరం కాపులుప్పాడు డంపింగ్ యార్డ్ కి తరలిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని. ఏదో ఒకటి చేసి కంటి తుడుపు చర్యలకు పరిమితం కాకుండా డంపింగ్ యార్డ్ ను శాశ్వతం గా ఇక్కడి నుంచి తరలించే మార్గం చూడాలని. జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ సంపత్ కుమార్ పునరాలోచన చేయాలని. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని వీరు యాదవ్ డిమాండ్ చేశారు.

ఎఫ్‌పిపిసిఎ చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపొద్దు

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు డిమాండ్

విశాలాంధ్ర-అనకాపల్లి: ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్మెంట్ (ఎఫ్ పిపిసిఎ) పేరుతో ప్రజలపై రూ6072 కోట్ల రూపాయల భారం మోపడం రాష్ట్ర ప్రభుత్వానికి సరైంది కాదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలో విద్యుత్ భారం ప్రజలపై మోపొద్దని ,ఎన్నికల్లో విద్యుత్ చార్జీలు పెంచమని ఇచ్చిన హామీ ను నిలబెట్టుకోవాలని సిపిఐ ర్యాలీ నిర్వహించింది. విద్యుత్ చార్జీల పెంపును కు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను కాపీలను సిపిఐ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ. డిస్కమ్స్ కి 8114కోట్లు రూపాయలు ప్రతిపాదిస్తే ,ప్రజల ఉపశమనం కోసం 6072 కోట్లు రూపాయలు పెంపుకోసమనుకుని ఏపీఈఆర్సీ ఆమోదం తెలిపినట్లు గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. అధికారంలోకి వస్తే ప్రజలపై ఎలాంటి విద్యుత్తు భారం మోపమని చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. 2022 -23 సంవత్సరానికి సంబంధించి వాడిన విద్యుత్తు పై ఇప్పుడు చార్జీలు చెల్లించాలని ప్రజలపై భారం వేయడం సిగ్గుచేటు అన్నారు. ఏపీ ఈపీడీసీఎల్ డిస్కమ్స్ కి యూనిట్ కి 80 పైసలు వసూలు చేసుకో వచ్చని ఇఆర్సి ఇచ్చిన అను మతులను ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నిత్యవసర ధరలు విపరీ తంగా పెరగడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. మునిగే నక్కపై తాటిపండు పడినట్టు ఇప్పుడు మళ్లీ విద్యుత్ వారం ప్రజలపై వెయ్యడం అంటే ప్రభుత్వం ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేయడమేనని దొరబాబు విమర్శించారు. ప్రజలపై విద్యుత్ భారం మోపి దీపావళికి ఉచిత గ్యాస్ ఇస్తామంటే ప్రజల మోసం చేయడమేనని దొరబాబు ఆరోపించారు. ప్రజానీకం ఆర్థిక పరిస్థితుల రీత్యా ప్రజలపై ఎఫ్ పి పిసిఎ పేరుతో 6072 కోట్లు విద్యుత్ భారం వేసే నిర్ణయాన్ని ఉపసంహ రించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే ఎస్ సన్యాసిరావు, రెడ్డిపల్లి అప్పలరాజు, జిల్లా నాయకులు భద్రం, ఘనేంద్ర కన్నబాబు, వియ్యపురాజు, కోరుబిల్లి శంకర్రావు, పోతురాజు ,వీరాజారె , త్రినాథ్, శ్రీను ,సత్తిబాబు, బాబ్జీ నరాలశెట్టి సత్యనారాయణ, ఆదారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం ఆర్టీసీ పల్లె వెలుగు అదనపు బడి బస్సులు నడపాలి

విశాలాంధ్ర-పాయకరావుపేట: విద్యార్థుల కోసం ఆర్టీసీ పల్లె వెలుగు అదనపు బడి బస్సులు నడపాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కే.అర్జున్ డిమాండ్ చేశారు. పాయకరావుపేట నుండి అనకాపల్లి వెళ్తున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులు ప్రయాణికులకు, విద్యార్థులకు సరిపోవడం లేదని ఆయన అన్నారు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్ రాయవరం మండలాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. పల్లె వెలుగు బస్సులు నిత్యం రద్దీగా ఉండి బస్సు ఎక్కే ప్రదేశంలో డోర్ వద్ద విద్యార్థులు వేలాడుతూ ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. అనుకోని ప్రమాదం జరిగితే ప్రాణం నష్టం ఎక్కువగా ఉంటుందని అన్నారు. విద్యార్థులకు అనుగుణంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళేందుకు సరిపడా పల్లె వెలుగు బస్సులు లేవని తెలిపారు. విద్యార్థులకు, ప్రయాణికులకు సరిపడా ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కోరిన పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి విద్యార్థుల కోసం అదనంగా పల్లె వెలుగు బడి బస్సులు నడపాలని అర్జున్ డిమాండ్ చేశారు.

ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 35 ఫిర్యాదులు

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించ వలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా తుహిన్ సిన్హా ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయం లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన 35 ఫిర్యాదులు అందాయి. ఇందులో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ , అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖీ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు పాల్గొన్నారు.

పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్న పట్టించుకోరా?

విశాలాంధ్ర-పాయకరావుపేట : పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్న పంచాయితీ పాలకవర్గం, అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మండలంలోని కుమారపురం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఉన్న వీధి దీపాలు గత రెండు నెలలుగా రాత్రితో పాటు పగలు కూడా వెలుగుతున్నాయని తెలిపారు. రాత్రితో పాటు పగలు కూడా వీధి దీపాలు వెలగడం వలన బల్బులు త్వరగా పాడైపోతాయని, ఎక్కువ మొత్తంలో విద్యుత్ బిల్లు వస్తున్నాయని, దీని ద్వారా పంచాయితీ నిధులు వృధా అవుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు చర్యలు తీసుకొని పగటిపూట వీధి దీపాలు వెలగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పంచాయితీ కార్యదర్శులతో సమావేశం

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలో పనిచేస్తున్న పంచాయితీ కార్యదర్శులతో ఎంపీడీఓ జయప్రకాశరావు, ఈఓపిఆర్డి సిహెచ్. చంద్రశేఖర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పారిశుధ్యం, రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకుల శుభ్రం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ, ఇంటి పన్నులు, గ్రంథాలయ పన్నుల వసూలు, పంచాయితీ పరిధిలో జరిగే పనులకు రికార్డు నిర్వహణ, పనుల స్థితిగతులు తదితర వాటిపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రవి వర్మ, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర-కశింకోట: రక్తదానం మరొకరికి ప్రాణదానమని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మేజర్ పంచాయతీ కశింకోట సామాజిక భవనం లో మెగా వైద్య శిబిరాన్ని, సిఐ స్వామినాయుడు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుహిన్ సిన్హా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రక్తదాన శిబిరా లను మా డిపార్ట్మెంట్ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని అన్నారు. శిబిరం లో ఎక్కువమంది రక్తదానం చేసేవిధంగా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. శిబిరాన్ని డిఎస్పీ బి. అప్పారావు, ఎస్సై లక్ష్మణరావు నిర్వహకులకు సహకరించారు. ఈ శిబిరంలో ఫస్ట్ ఎయిడ్ బ్యాంక్, సంజీవని బ్లడ్ బ్యాంక్, వీఆర్కా వెంకటరామ హాస్పిటల్, ఎన్టీఆర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది వారి సేవలు అందజేశారు. సిఐ స్వామినాయుడు పోలీస్ సిబ్బంది యువకులు కలిసి సుమారు 100 మంది పైగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.

నూకాంబిక అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు



విశాలాంధ్ర - అనకాపల్లి: శ్రీ నూకాంబిక అమ్మవారికి భక్తులు హుండీ ద్వారా 123 రోజులలో సమర్పించిన మొక్కుబడులను సోమవారం నాడు శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానము ఉత్సవ మండపములో హుండీ లెక్కింపు నిర్వహించారు. సదరు లెక్కింపులో నగదుగా రూ? 52,88,674/- లు, బంగారం 57.400 మిల్లి గ్రాములు? వెండి 2 కేజి 200 గ్రాములు వచ్చినట్లు డిప్యూటీ కమీషనర్ , కార్యనిర్వహణాధికారి ఎస్ సుజాత తెలిపారు. జిల్లా ఏసి సుధారాణి పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది.సదరు హుండీల లెక్కింపుకు దేవస్థానము సిబ్బంది, పూజారులు, శ్రీవారిసేవ సభ్యులతోను, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్ సిబ్బంది, అనకాపల్లి టౌన్ పోలీసు , భక్తులు పాల్గొన్నారు.

ఎం.కొత్తపల్లి గ్రామసభలో 14 దరఖాస్తులు

విశాలాంధ్ర-చోడవరం : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు మండలం లోని ఎం.కొత్తపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభలో 14 భూ సంబంధిత రెవెన్యూ సమస్యలు పై అర్జీలు అందినట్లు తహసీల్దార్ ఏ.రామారావు తెలియజేసారు. రీ సర్వే గ్రామ సభలు లో భూ సంబంధిత, రెవెన్యూ సమస్యల పై అందిన అర్జీలకు అధికారులు నెలరోజులు కాలపరిమితి లో పరిష్కరిస్తామని తెలిపారు. భూ రికార్డులు, సర్వే నెంబర్ సబ్ డివిజన్, పేర్ల తప్పులు, భూ తగాదాలు, అన్యక్రాంతమైన పంపిణీ, కోర్టు వ్యవహారాలు తదితర అన్ని అంశాలపై అవకాశమున్నంత వరకు రైతాంగ సమస్యలు పరిష్కారం చూపుతామని, లేనిచో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పి.సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

29 న విశాఖ డెయిరీ వద్ద జరుగు మహా దర్నా విజయవంతం చేయాలి : సీపీఎం

విశాలాంధ్ర-కె కోటపాడు: విశాఖ డెయిరీ తగ్గించిన పాల ధరను వెంటనే పెంచాలని ఈనెల 29 న విశాఖ డెయిరీ వద్ద జరుగు మహా దర్నాను జయప్రదం చేయాలని కోరుతూ పాలరైతుల సంఘం కోటపాడులో సిపిఎం నాయకులు పోస్టర్ ను విడుదల చేసారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శంకర్, గండి నాయన బాబు, యర్రాజోముడు తదితరులు మాట్లాడుతూ పాలరైతులు చేస్తున్న పోరాటానికి సిపిఎం పూర్తి మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. విశాఖ డెయిరీ యాజమాన్యం పాల ఉత్పత్తి ధరలు మెండిగా పెరిగినప్పటికీ రైతులకు లాభసాటి ధరలు కల్పించకుండా పాల సేకరిస్తున్న పాల ధరలను తగ్గించడం అన్యాయమన్నారు. నేడు వ్యవసాయ రంగం లాభ సాటిగా లేకపోవడంతో, యువత ఉపాధి అవకాశం లేక ఉత్తరాంధ్ర జిల్లాలోని సుమారు 3 లక్షల మంది రైతులు పాడి పై ఆధార పడి ఆవులను మేపు కొని తమకుటుంబాలను పోషించు కుంటున్నారని అన్నారు. ఈరోజు డెయిరీ ఇస్తున్న ధర ఏమాత్రం గిట్టుబాటుగా లేదన్నారు. కనీసం ఆవుపాలకు లీటరుకు 50 రూపాయలు,గేదె పాలకు లీటరుకు 100 రూపాయలు ఇవ్వాలి.కానీ విశాఖ డెయిరీ యాజమాన్యం ఆవు పాలకి లీటరుకు మూడు రూపాయలు తగ్గించడం వలన పాడి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు .పశు పోషణ వ్యయం విపరీతంగా పెరిగినప్పటికీ విశాఖ డెయిరీ యాజమాన్యం పాల సేకరణ ధరలు పెంచ కుండా ధరలను,తగ్గించడం దుర్మార్గ మన్నారు . పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పాల ధరలను పెంచి పాడి రైతులను ప్రోత్సహించాల్సిన విశాఖ డెయిరీ యాజమాన్యం పాల సేకరణ ధరలను తగ్గించడంతో పాడి రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . రైతులతో సంప్ర దించకుండా ఏకపక్షంగా పాల సేకరణ ధర తగ్గించడం సరికాదని తెలిపారు . గత రెండేళ్లుగా పాడి రైతులకు బోనస్ ఇవ్వ కుండా తీవ్ర ద్రోహం చేశారని తెలిపారు . వెంటనే విశాఖ డెయిరీ యాజమాన్యం తన నిర్ణయాన్ని వెనక్కి తీసు కొని తగ్గించిన ఆవు పాల ధరను పునరుద్ధరించాలని ఈనెల 29 న.గాజు వాక డెయిరీ వద్ద మూడు జిల్లాల రైతులు మహాధర్నా కార్యక్రమాన్ని పాల రైతులు జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రామ లక్ష్మి వి సూర్యనారాయణ గాడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాల సేకరణ ధరను పెంచాలి : సిటూ

విశాలాంధ్ర-పరవాడ: విశాఖ డెయిరీ పాల సేకరణ ధరను తగ్గించి రైతుల ఆదాయానికి గండి కొట్టడం తగదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు సోమవారం భరణికం పాల సేకరణ కేంద్రం వద్ద రైతు, ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ విశాఖ డెయిరీ సేకరిస్తున్న ఆవు పాల ధరను తగ్గించడం అన్యాయమన్నారు. పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న పాల రైతులు తగ్గిన పాల ధరలతో ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. పాల రైతులకు నిలిపివేసిన బోనస్ను పెంచాలని, పెంచిన పశుదానా రేట్లు తగ్గించాలని డిమాండ్ చేశారు. విశాఖ డైరిలో అవినీతి అక్రమాలు పెరిగిపోయాయన్నారు. పశుపోషణ వ్యయం విపరీతంగా పెరిగినప్పటికీ పాలధరలను మాత్రం పెంచడం లేదన్నారు. ధరలు పెంచకపోగా ఉన్న ధరలను తగ్గించడం అన్యాయం అన్నారు. విశాఖ డెయిరీ యాజమాన్యం తగ్గించిన పాల సేకరణ ధర పెంచకపోతే ఈ నెల 29న విశాఖ డైరీని ముట్టడిస్తామని గనిశెట్టి హెచ్చరించారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని డైరీ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గనిశెట్టి ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.

భరణికం పాల సేకరణ కేంద్రం వద్ద నిరసన తెలుపుతున్న పాడి రైతులు